నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12


సమైక్య పాలనలో వ్యవసాయం అంటేనే విరక్తి పుట్టేలా చేసిన కాంగ్రెస్ పార్టీ మరోసారి అదే తరహా కుట్రలకు తెరలేపింది. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం పచ్చబడడం, రైతు తలెత్తుకుని తిరుగడం అస్సలు ఆ పార్టీకి గిట్టడం లేదు. అందుకే అధికారమిస్తే ఇది చేస్తాం..అది చేస్తాం అంటూ ఆ పార్టీ నేతలు తిరోగమన మాటలు మాట్లాడుతున్నారు. 24 గంటల కరెంట్ తీసి 3 గంటల కరెంట్, దాని కోసం 5హెచ్‌పీ మోటర్లను పీకేసి 10హెచ్‌పీ మోటర్లను, విభజించు, తగదా పెట్టు అనే రీతిలో రైతు బంధును, ధరణి తీసి భూమి హక్కులను రైతుల నుంచి గుంజి కౌలుదారులకు వంటివెన్నో చేస్తామని బాజాప్తా ప్రకటిస్తున్నారు. స్వరాష్ట్రంలో నిశ్చింతగా ఉంటున్న రైతుల గుండెల్లో కాంగ్రెస్ నేతల మాటలు గుబులు పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయం అధోగతి పాలుకావడమే కాకుండా ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయన్న ఆందోళన రేపుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం అరకోటి నుంచి కోటి రూపాయలకు చేరిన ఎకరం భూమి ధర మళ్లీ డమాల్ అవుతుందని రైతులు భయపడుతున్నారు. 3 గంటల కరెంట్ అయితే సాగునే బంద్ చేసుకోక తప్పదని వాపోతున్నారు. 10హెచ్‌పీ మోటర్లు బిగించాల్సి వస్తే దాని కంటే మోటర్ల జోలికే పోకుంటే బాగుంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణిని తీసేసి అన్ని పాత కాలమ్స్ పెట్టి కౌలుదారులకు హక్కులు కల్పిస్తే భూములపై అసలు రైతుల ఆశలు వదులుకోవాల్సిందేనన్న ఆందోళన కనిపిస్తున్నది. కౌలుదారులకు రైతుబంధు వర్తింపజేస్తే భూములు కౌలుకు దొరుకడమేమో కానీ.. భూములు పడావు పడి సాగు విస్తీర్ణం పడిపోవడం ఖాయమన్న చర్చ సర్వత్రా సాగుతున్నది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్27(నమస్తే తెలంగాణ))

# పచ్చని బతుకులను పగబట్టిన కాంగ్రెస్

## రైతు జీవితాలతో రాజకీయ చెలగాటం



- పూటకో మాటతో బుసలు కొడుతున్న నేతలు
- రైతు వెన్ను విరిచేలా వ్యవహారం
- మొదటికే మోస వస్తుందని రైతుల్లో భయాందోళన
- భూముల ధరలు పడిపోయే ప్రమాదం
- నిరంతర కరెంట్ స్థానంలో 3 గంటల విద్యుత్
- ఆచరణ సాధ్యం కాని 10హెచ్‌పీ మోటర్లతో దిగాలు
- వ్యవసాయంపై విరక్తి వచ్చేలా కాంగ్రెస్ చర్యలు
- సాగుభూమి తగ్గిపోయి మళ్లీ వలసలకు ఆస్కారం
- రోజుకో తీరుగా రైతు వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్
- మండిపడుతున్న రైతులు, రైతు సంఘాల నేతలు

12లో..



నకిరేకల్ : కడపర్తిలో రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన ఎంపీ బడుగుల లింగయ్య

## వీరేశం.. అసత్య ప్రచారం మానుకో!

- రూ.100 కోట్లతో అయిటిపాముల లిఫ్ట్ మంజూరు చేయించింది నేను..
- నువ్వు తీసుకొస్తావని చెప్పకోవడం తప్పుడు ప్రచారమే
- జీఓ కాపీలు తీసుకుని కడపర్తి సెంటర్‌కురా..
- నువ్వు చెప్పేది నిరూపిస్తే అంబేద్కర్ సాక్షిగా ఓట్లు అడుగకుండా వెళ్లిపోతా

కడపర్తి రోడ్‌షోలో బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి

9లో..

## నేటితో ప్రచారానికి తెర

- ఉమ్మడి జిల్లా అంతటా హోరెత్తిన ప్రచారం
- 12 చోట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సభలు
- పలు చోట్ల కేటీఆర్, హరీశ్‌రావుల రోడ్‌షోలు
- పక్కా ప్రణాళికతో సాగిన బీఆర్‌ఎస్ ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా
- కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు సైతం జిల్లాకు
- మరోసారి బీఆర్‌ఎస్‌దే ఆధిపత్యమని సర్వత్రా చర్చ

2లో..

## బీఆర్‌ఎస్ గెలిస్తేనే నల్లగొండ మరింత అభివృద్ధి



- ఇంకా సీఎం దత్తతలోనే ఉందన్న విషయం మర్చిపోవద్దు
- జిల్లా కేంద్రం అభివృద్ధికే రూ.1400 కోట్లు ఖర్చు చేశాం
- ఐటీ టవర్, మెడికల్ కళాశాల ఏర్పాటుతో మారిన రూపురేఖలు
- బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి చేసి నల్లగొండ మండలానికి సాగు నీరు ఇస్తాం..
- నాయకులు పోయినా మీతో మేమున్నామన్న ప్రజల భరోసా నాకుంది
- ఆ దిశగా ఆలోచన చేసి ఒక్కటవుతున్న సబ్బండ వర్గాలు
- ఇప్పటికే పలు సంఘాల మద్దతు
- మిగిలిన పనుల పూర్తికి మరోసారి ఆశీర్వదించండి

బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

3లో..

## డిండి ఎత్తిపోతల ద్వారా 1.60 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇస్తాం



ఇంటర్వ్యూ Interview

- రూ.6,340 కోట్లతో ప్రాజెక్టు పనులు నడుస్తున్నాయి
- చందంపేట, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాల్లో రూ.600 కోట్లతో మరో ఐదు లిఫ్ట్ పనులు
- దేవరకొండ ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి
- నియోజకవర్గానికి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తీసుకొస్తాం
- పట్టణాలతోపాటు గ్రామాల్లో మరింత ప్రగతికి కృషి
- పదేండ్లలో రూ.12వేల కోట్ల పనులు చేశాం..
- మరోసారి అవకాశమిస్తే పెండింగ్ పనులు పూర్తి

బీఆర్‌ఎస్ దేవరకొండ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

10లో..

## బీఆర్‌ఎస్‌తోనే మునుగోడు దశ మారింది



- మిషన్ భగీరథతో ఫ్లోరైడ్‌ను రూపుమాపాం
- ఉప ఎన్నిక తర్వాత నియోజకవర్గంలో రూ.571 కోట్ల అభివృద్ధి పనులు
- సాగునీటి కోసం కొనసాగుతున్న శివన్నగూడెం, లక్ష్మణాపురం రిజర్వాయర్ నిర్మాణాలు
- కాంగ్రెస్ హయాంలో కుంటుపడిన ప్రగతి
- మరోసారి ఆశీర్వదిస్తే మునుగోడును మున్సిపాలిటీగా మారుస్తా
- నారాయణపురాన్ని హెచ్‌ఎండీఏ పరిధిలోకి తీసుకొస్తాం
- పసునూరును మండలంగా చేస్తాం.. నాంపల్లిలో ఇండస్ట్రియల్ కారిడార్

బీఆర్‌ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

8లో..